**<u>సరిహద్దు విషయము పై భారత్ మరియు చైనా ప్రత్యేక ప్రతినిధుల మధ్య 17 వ రౌండ్ చర్చలు</u>**

ఫిబ్రవరి 11, 2014

సరిహద్దు విషయము పై భారత్ మరియు చైనా ప్రత్యేక ప్రతినిధులు , జాతీయ భద్రత సలహాదారు శ్రీ శివ్ శంకర్ మెనన్ మరియు స్టేట్ కౌన్సిలర్ యంగ్ జెయిచ్చి ల మధ్య 17 వ రౌండ్ చర్చలు 10-11 ఫిబ్రవరి 2014 న న్యూ ఢిల్లీ లో జరిగినవి. చర్చలు చాలా స్పష్టమైన మరియు సుహృద్భావ వాతావరణము లో జరిగాయి.

2. ప్రత్యేక ప్రతినిధులు,చైనీస్ ప్రీమియర్ లీ కేకియాంగ్ భారత్ పర్యటన మరియు ఆ తరువాత 2013 లో ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ బీజింగ్ పర్యటన తరువాయి భారత్-చైనా సంబంధాలను సమీక్షించారు. గట్టి ఐన మరియు పెరుగుతున్న భారత్-చైనా భాగస్వామ్యము ఈ ప్రాంతములో మరియు ప్రపంచానికి శాంతి మరియు స్థిరత్వము కల్పిస్తుందని వారు అంగీకరించారు.

3. ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా సమీక్షిస్తూ , ప్రత్యేక ప్రతినిధులు 2014 సంవత్సరము ఇరు పక్షాల అన్ని రంగాలు అంటే ఆర్ధిక , సాంస్కృతిక మరియు సాంఘిక రంగాల నుండి పరస్పర పర్యటనలు వుండే సంవత్సరము గా గుర్తుండి పోతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచ్చ స్థాయిలో రాక పోకలు మరియు ఇరు ప్రజల మధ్య బంధాలను గట్టి పరచాల్సిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. రెండు దేశాల మధ్య కౌంటర్ టెర్రరిజం , డిసార్మమెంట్ మరియు అంతర్జాతీయ భద్రత మరియు మారీటైమ్ విషయాలతో కలుపుకొని అన్ని ద్వైపాక్షిక విషయాల పై ఎప్పటి కప్పుడు చర్చలు జరగటానికి వారు ప్రోత్సహించారు.

4. ప్రత్యేక ప్రతినిధులు సరిహద్దు విషయము సమాధానము కొరకు , అంతకు ముందు ఇరు పక్షాలు అంగీకరించిన మూడంచల ప్రక్రియ లో రెండవదైన ఫ్రేమ్ వర్క్ పై చర్చలు కొనసాగించారు. ఇది భారత్-చైనా సరిహద్దు విషయము సెటిల్మెంట్ కు రాజకీయ ప్రమాణాలు మరియు మార్గదర్శక సూత్రాల అంగీకారము పై ఆధార పడుతుంది.

5. పెరుగుతున్న భారత్-చైనా బంధానికి మూలమైన భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి మరియు ప్రశాంతత కొనసాగించటాన్ని కూడా వారు చర్చించారు. వారు ఇంకా అదనపు కాన్ఫిడెన్స్ బిల్డింగ్ చర్యలు , బార్డర్ డిఫెన్స్ సహకార అగ్రిమెంట్ అమలు గురించి కూడా వివరముగా చర్చించారు. సాంవత్సరీక రక్షణ చర్చలు 2014 లో త్వరగా జరగాలన్న నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్యలు ఇరు పక్షాల మధ్య ఎప్పటి కప్పుడు చర్చలు జరిగే అలవాటు ను పెంచి ఇద్దరి మధ్య మరింత అవగాహన ను మరియు నమ్మకాన్ని పెంచుతుంది.

6. పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలు మరియు ఈస్ట్ ఆసియా సమ్మిట్ ప్రక్రియ లో సహకారము మరియు వెస్ట్ ఆసియా ఇంకా అఫ్ఘానిస్తాన్ లో ప్రస్తుత పరిస్తుతుల పై కూడా వారు చర్చించారు. భారత్-చైనా సంప్రదింపులు ఈ విషయాలకు కూడా పొడిగించాలని వారు అంగీకరించరు.

7. స్టేట్ కౌన్సిలర్ యంగ్ జెయిచ్చి ప్రధాన మంత్రి డా. మన్మోహన్ సింగ్ ను కలిశారు.

న్యూ ఢిల్లీ

ఫిబ్రవరి 11, 2014